# INSTITUTIONAL DISTINCTIVENESS.

The vision and mission of College of Teacher Education, Andhra Mahila Sabha, Hyderabad, emanates from the foresightedness of the visionary founder Padma Vibhushan Dr. Durgabai Deshmukh. College of Teacher Education is unique and distinctive for the following reasons.

• Only college to get assistance for Restructured Courses under the Faculty of Education, Osmania University, Hyderabad

• First institution in the voluntary sector to get a project from UNICEF through NCERT. This project finally culminated into establishment of State Resource Centre (SRC) in (ECE) in the State of Andhra Pradesh

• CTE status conferred in 1997 – a unique privilege conferred on Private Aided College in Andhra Pradesh

• Only Private Aided single faculty college offering four teacher preparation courses at different levels

• Accredited by NAAC with B++Grade.

• Conferred the status of Autonomy in 2007.

•The Gandhi Shatabdi Bhavan programs organized on every fourth Friday of the month inculcate Gandhian values of honesty, non-violence and sacrifice.

•The new National Education Policy (NEP) has a segment called ‘multilingualism, and power of language’. College of Teacher Education Andhra Mahila Sabha took a step forward and conducted webinars to create awareness about importance of mother tongue.

# ఘనంగా మాతృభాష దినోత్సవం

నవతెలంగాణ-ఓయూ



కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళా సభలో గురువారం మాతృభాషా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎం. సులోచన మాట్లాడుతూ మాతృభాష అనేది తల్లి గర్భంలో ఉన్నప్పటి నుండే వస్తుందని, విద్యార్థులకు మాతృభాషలో బోధించడం వల్ల వాళ్లలో విషయ అవగాహన తొందరగా జరుగుతుందన్నారు.డాక్టర్ అనంతలక్ష్మి నందివాడ విచ్చేసి తెలుగు భాష గొప్పతనాన్ని దాని ప్రాశస్త్యాన్ని గురించి తెలియజేశారు. తెలుగువారు ఏ భాష అయినా చాలా సులువుగా అలవర్చుకోగలరు అని, తెలుగు తెలిసిన ప్రతి ఒక్కరికీ సంస్కృతం, హిందీ భాషలు సులువుగా వస్తాయన్నారు. తెలుగులో మాట్లాడడం తల్లిదండ్రులు పిల్లలకు చిన్నప్పటి నుంచే అలవాటు చేయాలన్నారు. వే
భాషలను మన మనుగడ కోసం నేర్చుకోవాలని, కానీ తెలుగును మరచిపోకూడదన్నారు. మన దేశంలో తెలుగు భా
రెండవ స్థానంలో ఉందని అందరూ భాష పట్ల మక్కువను పెంచుకోవాలని కోరారు. తెలుగు అక్షరాలు ఉచ్చారణ వ
మన శరీరంలో 72000 న్యూరాన్స్ ఉత్తేజ పరచ పడతాయని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జ
ఇందిరా అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.





# ఘనంగా హాస్య దినోత్సవ వేడుకలు



**నవతెలంగాణ-ఓయూ**

కాలేజ్ ఆఫ్ టీచర్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళా సభలో హాస్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భగా కళాశాల చైర్‌పర్సన్ ప్రొఫెసర్ ఎం.సులోచన మాట్లాడుతూ ప్రతిరోజు మనం హాయిగా ఒక పది నిమిషాలు మనస్ఫూర్తిగా నవ్వితే ఎటువంటి ఆరోగ్య సమస్యలు రావు అని సూచించారు. నవ్వడం వల్ల శరీరంలోని కండరాలు ఎంతో ఉత్తేజితమవుతాయని, ఎటువంటి లాఫింగ్ క్లబ్‌లకు వెళ్లాల్సిన అవసరం ఉండదు అని తెలియజేశారు. ఈసందర్భంగా కళాశాల విద్యార్థినిలు అనేక రకాల జోక్స్‌ను, హాస్యాస్పదమైన నాటికలను ప్రదర్శించారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఇందిర, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



